కథా నిలయం
942
శ్రీకాకుళం

# హస్కు గ్యాసు

"నీదిగ్యాస్"
"నీదిహస్కు"
"గ్యాస్"
"హస్కు"
"గ్యాస్"
"హస్కు"

అని యిలా సశేషంలో, కనక తీవ్రఘట్టం అందుకుంటే ప్రారంభిస్తుంది. ఆ మోస్తరు "రూంవు"తో ఇసకవీధే గోదావరిగట్టెక్కి శ్రద్ధానందఘాట్ మెట్లకేసి నడుస్తున్నారు. ఒక యువకుడు ఒక యువతి ఇద్దఱూ ఇంగితాల సంగమయ్యా కంటబడ్డారు.

సాధారణంగా ఎప్పుడూ దారంట వినవచ్చేవి. ఉబుసు తునకలే. పూర్వోత్తరాలు జన్మలకు మల్లేనే, అభేద్యాలు. కొన్ని కొన్ని మచ్చుకు వ్రాస్తాను తెలుసుకోండి చూస్తాను.

ఒకచోట నలుగురు పోతున్నారు. అందులో ఒకడు తక్కిన ముగ్గుర్నీ ఆపి మరీచెప్పేడు. "బేఖర్చులు చెయ్యను పట్టుదలఖర్చులువస్తే మానను." అని అతగాడికివచ్చే అంత పట్టుదలఖర్చులు ఏవంటారు? ఎలక్షను ఖర్చులా?—ఒకచోట ముగ్గురు పోతూ వకడు చెప్పుతూంటే తక్కిన యిద్దరు ఊకొడుతూ నడుస్తూవున్నారు. అడుగులో అడుగువేసుకొంటూ "కాఫీహోటల్లో నా కాతా తెలుస్తుంది. యేడాదిలో 350 రూపాయలు ఇచ్చాను. అంటే ఏమిటి రోజుకు రూపాయ చొప్పున అన్నమాట." ఏ యేడాదిలో అని మీరు చెప్పగలరు? ముంద

నుంచుకొన్న సంవత్సరములోనా ? మఱోచోట ఒకస్త్రీ గోదావరి నుండి బిందెత్తుగొని అడ్డంగా నడుస్తూ "ఏంనాయనా ! చూశావా బొగ్గులు అంతాపొడే, అంతానలే. చూచావా నాయనా !" అని అడుగుతుంది. ఆ అడగబడే వాడెవడో ? కాటికాపరి కాదుగదా ? వేరొకచోట ఇద్దరు పండితులు నడుస్తూ "ఏనుగు సింహమ్ము, ఎలనాగ మూడును నొక్కమాటను నిమిడియుండవలయు." అని ఒకాయన అడుగుతూంటే రెండోవాడు మీనమేషాలు లెక్కిస్తూ దిక్కులు చూస్తాడు. ఆ సమస్యలో వాళ్ళుపడ్డది వెంగ్రుక తుదా మొదలూ తెలియకేమో ?

ఆత్మగతాలకుగాని, సంభాషణలకుగాని, చూపులకుగాని, చేతలకుగాని, ఇతరులమధ్య దారంట జరిగేవాటికి, పూర్వోత్తర సందర్భాలు కనిపెట్టడమనేది బహుక్లిష్టం. ఇంగితాల సంగమయ్యకు అలాంటి రంధ్రాన్వేషణంలోకి దిగడం అయిష్టం కూడాను.

అయినా ముందుపొయ్యేవాళ్ళు యువతీయువకులుకదూ. అందులోనూ వాళ్ళిద్దరూ "నీది గ్యాస్" "నీది హస్క" అని ఖండనముండనంగా "బండీ" ఎక్కుతూ వాదించుకుంటూ నడుస్తూవుంటే సంగమయ్యంతవాడిక్కూడా సరదా పుట్టింది ఆకళిద్దామనీ, వాళ్ళయొక్క పుట్టు పూర్వోత్తరాలు కాస్తంత కని పెడదామని, వాళ్ళ వెనకాతలే తానూ నడవదొడగేడు.

శ్రద్ధానందఘాట్ మెట్లదగ్గరకు వెళ్ళేసరికి యువకు డన్నాడు. "ఇక్కడ కూర్చుందాం హస్కమ్మకానా !" అని "అక్కడ కాదు కొంచెం అనుకుంటా కూచుందామోయి గ్యాస్ రాయడా !" అంది యువతి; ఒక మెట్టు దిగుతూ పక్కకు యువకుని తీస్తూ.

మెట్లు పొడుగుపాటివి కాబట్టి ఎక్కడవాళ్లు కూర్చున్న వాళ్ళకు కొంచెందూరంలో కూర్చోవచ్చునవి సంగమయ్య సంధ్యారాగంకేసి తిలకిస్తూ నిలబడిపొయ్యేడు గట్టుమీదే. యువకుడూ యువతీ సర్దుకూర్చున్నాక పావకాళంగా సంగ మయ్యకూడా పదిగజాల్లో వాళ్ళమీదనుండి వచ్చేగాలి తనకు తగిలేటట్టుగా ఆసీనుడైనాడు.

వాళ్ళమీదనుంచి వచ్చేగాలి అంటే సామాన్యపుగాలా అది ? మంచి యవ్వనపుగాలి, మంచి పరవమైనగాలి, మంచి నాజూకైనగాలి, మంచి నవనాగరికతతోకూడిన గాలి, ఇంతెందుకు చదవడం ? ఇరవై యోళతాబ్దము ముప్పైయోళతాబ్దంల్లోకి దుసెళ్ళి నలభై యోళతాబ్దంమీద కసిదీర్చుకుంటూవుందా అన్నంత వాడైనగాలీ, వలపైన గాలీని.

యువకుడు "నీ వాదంలో ఉత్తహస్కు కాకపోతే మఱే ముంది ? (ప్రకృతి ; పురుషుడు ; అని వేదాంతం రెండే పదార్థాలను ఘోషిస్తూవున్నప్పుడు, ఇఖ ప్రపంచంలో స్త్రీవ్యక్తికి తావెక్కడుంది ? చెప్పు. స్త్రీనికూడా ప్రకృతిలోని భాగంక్రిందే తీసికోవలసివస్తుంది. అప్పుడు స్త్రీ కూడా ప్రకృతియొక్క ఇతర మూర్తులతో పాటు పురుషునకు అనగా "మాన్"కు బానిస అని ఎంచవలసిందేగా. దానిని మించి జగత్తులో మరో ప్రతి పాదన చేయడానికేవీల్లేదు. మఱో ప్రతిపాదన చేస్తే అది అంతా ఉత్తహస్కు—" అన్నాడు.

యువతి "నీ వాదం" శుద్ధ గ్యాస్ అని రూఢిచేస్తూ న్నాను చూడు. స్త్రీస్వరూపము శక్తిస్వరూపము అనగాతదితరం ఆ శక్తితో కూడుకొన్నది అన్నమాటేగా తదితరంలోకే

పురుషుడు వస్తాడుగా. అపుడు మనం అనుకోవలసింది పురుషునకు శక్తిలేదనేగా-పురుషునకు శక్తిలేనప్పుడు వానికి స్వతంత్రం వుండేం లేకేం. వాని స్వతంత్రం అప్పుడు గాలికెగిరే ఎండు రావాకులకున్న స్వతంత్రం వంటిదే అని అనుకోవలసి వస్తుంది. అంచేత నిరర్థకం. కాబట్టి స్త్రీకే స్వతంత్రం వుండాలి. అప్పుడే స్వతంత్రం అన్నశబ్దం రాణింపులోకి వస్తుంది." అన్నది.

యువకుడూ యువతీ ఏదోవేదాంతం మాట్లాడుకుంటూ వున్నారుగాని ఏకాంతం చెప్పకోవడంలేదు గదా అని సాహసించి సంగమయ్యా కాస్తదగ్గఱగా జరిగి చనువుగా పలకరించి "అమ్మాయీ అబ్బాయీ మీరు అనుకొనే దాంట్లో ప్రకృతి, పురుషుడు, శక్తి, అశక్తి, తెలిసినయిగాని. నాకు, హస్క అంటే ఏమిటి? గ్యాస్ అంటే ఏమిటి?" అన్నాడు.

"హస్క అంటే చూడండి Sooty Chimneys, పొగ గొట్టాలు పెద్దవి, ఎత్తుగా పట్నాలమధ్యనే ఒక్కొక్కచోట వేస్తూకూస్తూ కనవచ్చే రైసుమిల్లులలో అనగా ధాన్యపు మరలలో తయారై ఇవలకు పారబోయబడే ఊకలేండి. ఆ ఊకట నేను! ఈ గ్యాస్ రాయడుచూపుకు" అంది యువతి, సంగమయ్య అనే మధ్యవర్తి దొటికినాడు గందా అనేధైర్యంతో అన్నట్టు గట్టిగా యువకుడన్నాడు" గ్యాసుఅంటేనండి—ఇనపసిలెండరు. ఎఱుగరునాయనా? అంటే బారపొడుగూ మూరకైవారమూగల ఇనపఖడ్డీ, బరువుదే, దాంట్లోంచి యివలకువచ్చి సీసా నీళ్ళల్లో కెక్కి అణగి మణగివుండి ఒక్కమాటుకొడితే రబ్బరుంగరంతో సహా బుస్సుమని పైకి వస్తుందే అదీగ్యాస్ అంటే దాన్నిబట్టి నన్ను గ్యాసురాయుడూ అంటూ ఈ హస్కమ్మ ఆక్షేపిస్తూంది."

అని అన్నాడు. "ఈ రెండూ వచ్చాకే మనదేశంలోవాగుడు ఎక్కువైంది. ఇంత బలహీనంలోకి మనదేశం దిగిపోయింది" అన్నాడు సంగమయ్య.

యువకుడూ యువతీకూడా "ఏమండీ? అలా అంటారు. మాది వాగుడా? మాది బలహీనతా?" అన్నారు కొట్టొచ్చినట్టు.

"కాదు. ఒకళ్ళది గ్యాస్ ఒకళ్ళది హస్కు ఒకళ్ళది Soda gass Iron cylender ఒకళ్ళది Rice factory Sooty chimney" అన్నాడు సంగమయ్యలేచి వెళ్ళిపోతూ.

"వాడెవడో చాలా obsence గా మాట్లాడే లుచ్ఛాలాగున్నాడే." అంది యువతి. "కాడు వాడూ మా కోవకు చెందినవాడే. Soda gass Iron cylender గాడే. తనతో హస్కుకొట్టేది దొరుకుతుందా అని చూస్తూవున్నవాడే" అని అన్నాడు యువకుడు. దూరంగా దరోఫీస్టీమరు ఫిబ్రవరి చీకట్లో స్ట్రాండయి కూసింది. "బాగా కవిపెట్టేవు" అంది యువతి.

.... .... .... .... ....

## విడాకులు

"నిశితమైన బుద్ధి మొఱవోవడం ఎంతవానికైనా ఎప్పుడైనా కలుగుతుంది. అంతమాత్రానికి ఆలా "విడాకులు" ఇచ్చేనేటంత హడావడి చేస్తావెందుకు?" అన్నాడు. కూలివాని నెత్తిమీద నుంచి బజారుగంప దింపుతూ, కాలి జోడైనా వదలకుండా, పైమీది కండువాఅయినా తీసి కూర్మానికి తగిలించుకోకుండా—